# తిరిగిరాని వసంతం

[పెద్దకథ]



గొల్లపూడి రాజ్యలక్ష్మి

(గత సంచిక తరువాయి)

తర్వాత బి. యస్సీ పూర్తికావటంతో ఉద్యోగాన్వేషణలో పడి హైదరాబాదు — విజయవాడ – మద్రాసుచుట్టూ తిరగటంతో సరిపోయింది నాకు. సత్యవతి ఉత్తరాలు వ్రాస్తూవుండేది. మొగుడి సరదాలు — అలవాట్లు వ్రాసేది — చివర వస్నోకపర్యాయం రమ్మని ఆహ్వానిస్తూ ముగించేది. జవాబు వ్రాయాలనుకుంటూనే అశ్రద్ధ చేశాను. మధ్యలో అమ్మ—నాన్నల దగ్గర కొన్నాళ్లుండిపోయాను. ఆ ట్రిప్‌లోనే స్టేట్ బ్యాంక్ వాళ్ల ఇంటర్వ్యూకి వెళ్లి వచ్చాను నా ప్రయత్నాల్లోపడి—సత్యవతి సంగతి విస్మరించాను. సత్య మళ్లీ రాసింది ఉత్తరం. దాన్నిండా ఎన్నో విషాదాలు. ఇంకెన్నో జ్ఞాపకాల్ని మధురంగా కళ్లకు కట్టేటంత చాకచక్యంగా రాసింది. 'అవన్నీ నువ్వు మరచిపోయావా బావా?' అని—నిలదీసి ప్రశ్నిస్తున్నట్లు అనిపించింది. ఈసారి జాబు వ్రాయాలనే అనుకున్నాను. అంతలోనే స్టేట్ బ్యాంక్‌వాళ్ళు తక్షణం—ఏలూరు బ్రాంచిలో జాయిన్‌కమ్మంటూ ఆర్డర్ పంపించారు. మళ్లీ ఆ హడావుడిలో పడిపోయాను. కొత్త పరిసరాలు — కొత్త మనుషులు — కొత్త పరిచయాలు! ఆ పరిస్థితిలో నుంచి కొంచెం వూపిరి పీల్చుకుంటుండగా మామయ్య దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది. వీలుంటే ఒకసారి వచ్చిపొమ్మని! ఇప్పుడు రావటం కుదరదని–వీలుపడిన వెంటనే వస్తానంటూ—నా పరిస్థితుల్ని వివరిస్తూ జవాబు వ్రాశాను, సత్యవతి గుర్తుకొస్తుండేది మధ్య మధ్య సత్య వుత్తరాలుతీసి చదువుకుంటూండేవాడిని. అందులోని — విషాదాల్ని — కోపాల్ని చూసి నవ్వుకునేవాడిని. సత్యకు ఉత్తరం వ్రాయాలనే ప్రబలమైన కోరిక వుండేది. కాని - సహజంగా నేను బద్ధకిష్టుడిని. పైగా శంకరం మనస్తత్వం కొంతగా తెలిసి. ఇదివరకులా చనువుగా వ్రాస్తే — ఏరకంగా పరిణమిస్తుందో — అనే అవ్యక్తమైన సంకోచంకూడా వుండటంవల్ల — మిన్నకుండిపోయాను.

ఉద్యోగం పర్మనెంట్ చేయించుకుని— ఆదివారం శెలవు కలిసేలా చూసుకుని మామయ్యదగ్గరకు బయల్దేరాను.

ముందుగదిలో—చీకట్లో—పడక్కుర్చీలో

పడుకునివున్న మామయ్య నన్ను చూస్తూనే 'వచ్చావా బాబూ!' అంటూ పలకరించుకున్నాడు. మామయ్య స్పర్శలో ఆర్ద్రత, గొంతులో ఆవేదన నాలో ఆశ్చర్యాన్ని రేకెత్తించినయి. లైట్ స్విచ్ వేసి ఆయన ముఖంలోకి చూశాను.

'ఎలావుంది—ఉద్యోగం?' అంటూ కుశల ప్రశ్నలేస్తున్నా — అవి మనస్ఫూర్తిగా అడగటం లేదని తెలిసిపోతోంది.

'కూర్చో పట్టాభి! నీకోసం రోజూ ఎదురుచూస్తున్నాము!'

'సీత వదిన వచ్చిందా?' అడిగాను కుర్చీలో కూర్చుని.

'కాదు...సత్యవతి వచ్చిందిరా!' అన్నాడు ఏటో చూస్తూ.

చటుక్కున లేచి నిలబడ్డాను. 'సత్య వచ్చిందా? ఏదీ?' అడిగాను ఉత్సాహాన్ని పుంజుకుంటూ.

'సత్యవతి ఒక్కటే వచ్చింది! మేడ మీద వున్నది.' అన్నాడు మామయ్య కలవర పాటుగా చూస్తూ. నాతో ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నట్లు తోచింది.

'అలా వున్నావేం మామయ్యా? వంట్లో బాగోలేదా?'

'వంట్లో రోగమేంలేదులే...సత్యవతి... సత్యవతే పెద్ద సమస్యయింది. గుంటూరు నుంచివచ్చి మూడునెలలవుతోంది!'

'సమస్యా? ఏమిటి మామయ్యా నువ్వనేది?' దిగ్భ్రమంతో చూశాను.

'పైన వుంది అది! మాట్లాడితే అన్నీ నీకే తెలుస్తాయి' అన్నాడు ముఖం దించుకుంటూ. భరించలేని ఆదుర్దా కలిగింది నాలో.

మేడమీద మూలగా ముడుచుకుని కూర్చుంది సత్యవతి. మోకాళ్లలో తల దూర్చుకునివున్న ఆ భంగిమ ఏదో విషాదాన్ని సూచిస్తోంది. నాగుండె లెందుకో గబగబ కొట్టుకుంటున్నాయి. ముచ్చెమటలు పోస్తున్నాయి. 'ఏమిటిది? ఏం జరిగింది?? భగవాన్...' అదురుతున్న మనసులో కోటి ప్రశ్నలు — సందేహాలూ.

నా అడుగుల చప్పుడుకు కాబోలు తలెత్తింది సత్యవతి. బహుళ పాడ్యమినాటికి వెన్నెల్లో సత్యవతి ముఖాన — కొట్టవచ్చినట్లున్నబొట్టు— నాలో కొండంత బలాన్నిచ్చింది. మనసు తేలికైంది.

# తిరిగిరాని వసంతం

'సత్యా! ఏమిటలా కూర్చున్నావు' అన్న నా ప్రశ్నకు—

'ఎప్పుడొచ్చావు బావా?' అన్నది నిర్లిప్తంగా.

'ఇప్పుడే...' తర్వాత ఏం మాట్లాడాలో తోచలేదు. ఆమెకు ఎదురుగా కూర్చుని ఆకాశంలోకి — సత్యముఖంలోకీ మధ్య మధ్య చూస్తూ కొంతకాలాన్ని గడిపేశాను. సత్య నిశ్శబ్దంగా — తపస్సు చేస్తున్నదానిలా కూర్చుంది.

'కోపం వచ్చిందా?' అడిగాను.

'ఎందుకు?' అన్నది నావైపు చూసి.

'క్షమించు సత్యా! నీ ఉత్తరాలకు జవాబు వ్రాయనేలేదు కదూ?—నా ఉద్యోగాల గొడవలో పడి!'

'ఓ. అదా? అవును మొదట్లో నిన్ను మింగేయాలన్నంత కోపం వచ్చింది—నీ అశ్రద్ధకు! తర్వాత అది సహజమేలే...అని సరిపుచ్చుకున్నాను.'

'శంకరం బావున్నాడా?'

'నిక్షేపంలా వుండివుంటాడు.' అని కొంచెంసేపు ఆగి 'నీకు తెలియదా?' అన్నది.

'ఏవిటి?'

'అతనూ—నేనూ విడిపోయాం!'

'ఏవిటీ?' తలమునకలవుతున్న ఆశ్చర్యంతో చూశాను. ఎన్నో అనుమానాలు — ప్రశ్నలు తలెత్తినయి. అన్నీ నిగ్రహించుకుని—అప్రయత్నంగా సత్య చేతిని—నా చేతిలోకి తీసుకున్నాను.

'ఏం జరిగింది సత్యా?' మంద్రస్థాయిలో అడిగాను—అనునయంగా.

సత్య తలెత్తి నా కళ్లల్లోకి చూసింది.

'బావా! ముఖ్యంగా మనిషి దేన్ని కోరుకునేది?'

'సుఖాన్ని!'

'అదే...అదే నాకు కొరవడిపోయింది. కడుపునిండా తిండి వుంది! కట్టుకునేందుకు గుడ్డ వుంది. ఆ రెండింటికే మొహంవాచి వున్నవాళ్లకు అదే స్వర్గం అనిపించేదేమో! నాకు ఇక్కడ ఏ లోటూ జరగలేదు. అందుకే అక్కడ నాక్కావలసింది అది కాదనిపించింది. స్వచ్ఛమైన ప్రేమ— ఆదరణ— సన్నిహితమైన అనురాగం ప్రతివారికీ వుండాలి. అవే జీవిత లతను పెరుపోస్తాయి. అవి లేని ఆడది వాడిపోయి—వాడిపోతుంది.'

'అంటే? శంకరం?—నిన్ను సరిగ్గా అర్థం చేసుకోలేదా?'

'ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యపడక మానదు. అసలా ప్రయత్నమే లేకపోతే...!'

'ఏమంటాడతను?'

'ఏమీ అనరు. నన్నూ ఏమీ అనవద్దంటారు. విశ్వాసంగల కుక్కలా ఆ ఇంటికి కాపలా కాయమంటారు.'

'అంటే? అతనికెమైనా వ్యసనాలున్నాయా?'

'నాకు తెలిసినంతవరకూ పేకాట ఆడతారు. తన ఆఫీస్‌లోనే పనిచేసే వనజ అంటే గొప్ప అభిమానం. వాలగైదుసార్లు ఇంటికి తీసుకొస్తే చూశాను.'

'ఏం జరిగిందసలు?'

'మళ్లీ మొదటి కొస్తున్నావు బావా!' నవ్వింది. నవ్వులో నిండుదనం లేదు.

'అగ్నిసాక్షిగా... మీ ఇద్దరికీ ఏదైనా సుర్దుబాటు?'

'అదేంలేదు! దానివల్ల మనసులు మరింత పాషాణాలవుతాయి తప్ప మరో ప్రయోజనం లేదు.'

నాకేం అర్థం కాలేదు. సత్యవంక వింతగా చూస్తుండిపోయాను. అసలు ఏం జరిగిందని సత్య ఇలా వచ్చేసింది?

'అతని కేవో అలవాట్లున్నంతమాత్రాన ఇలా వచ్చేయటం బాగుండలేదు సత్యా!' అన్నాను అయిష్టతను వెల్లడిచేస్తూ.

సత్యవతి మాట్లాడలేదు. ఏదో ఆలోచిస్తున్నట్లుంది.

'నెమ్మదిమీద అతనిలో మార్పు తీసుకురావాల్సింది. ప్రయత్నంతో సాధించలేనిదేది లేదని నువ్వే అన్నావు కదా! ఇంకా చేస్తే మీ పెళ్లి అయి ఏడాదికూడా నిండలేదు. ఇంతలోనే ఇలా తెగతెంపులు చేసుకోవటం ఎంతో హాస్యాస్పదంగా వుంది. ఎందుకిలా తొందరపడ్డావు?'

'నీలోని మగలక్షణం అలా అనిపిస్తోంది బావా! నేను తొందర పడ్డానా? ఎంతో ఆలోచించి నిదానంగానే ఈ నిర్ణయాన్ని తీసుకున్నాను. మావి సమాంతర రేఖలు. అవి కలవవు అతనిలోని ఆరాధన—అర్పణ అన్నీ వనజకే. మరి నన్నెందుకు చేసు

కున్నారు? అనే అడిగాను. ప్రేమవేరు—పెళ్ళి వేరుట. ఇంటికి అలంకారంగా నేను వుండాలిట. ఇల్లుని కనిపెట్టుకుని పెళ్ళాం వున్నంత విశ్వాసంగా మరెవరూ వుండరట. ఒకందుకు అతన్నభినందించాలి బావా! అతని మనసులో వున్నదంతా స్పష్టంగా చెప్పాడు. పెళ్ళాంద్వారా అతని వంశం నిలబడాలి. తన సరదాలు స్వేచ్ఛగా తీర్చుకో వచ్చును. కానీ ఈ పెళ్ళాం అనే పదార్థానికి జీవం లేదు మనసు లేదు. కోరికలు లేవు అతనిచ్చే ఆ గౌరవ స్థానానికి నేను తగననిపించింది. అక్కడ దొరికే తిండీ—బట్టకు ఇక్కడా లోటు లేదుగా. అందుకే వచ్చేశాను. అతనిలో మార్పు అంటావా? ఈ జన్మకు సాధ్యం కానిదనే నా నమ్మకం. 'మీలో మార్పురాదా?' అని అడిగితే 'నీలో మార్పు నే నాశించవచ్చా?' అని ప్రశ్నించాడు. ఇంక ఇప్పుడు చెప్పు బావా! నేను ఏమాశించి అక్కడుండాలి? ఆడదానికి భర్త కొట్టినా — తిట్టినా, వ్యసనపరుడైనా మొగుడే దైవం అనే నీతి నువ్వూ చెప్ప దల్చుకున్నావా?'

అంత సూటిగా వేసిన ప్రశ్నకు తబ్బిబ్బు అయ్యాను.

'అది కాదు.. సత్యా! మామయ్య బాధ కూడా అర్థం చేసుకో...'

'నాన్నబాధ నాకు తెలుసు — ఎక్కడ

# తిరిగిరాని వసంతం

అప్రతిష్ఠ వస్తుందో అనే. ఫలానావారి అమ్మాయి మొగుడిని వదిలేసి వచ్చింది' అనటం ఈ లోకానికి బహు తేలిక. నాన్న బడేది ఆ అపవాదుకే. కూతురు సుఖశాంతులు కరవై గంపెడు దిగులుతో — ఒంటరితనంతో కుళ్ళిపోయినా ఫర్వాలేదు. అల్లుడిదగ్గర వుండేచాలు! నన్ను ఆదరించే నీడ వున్నది, నన్ను ఆప్యాయతతో చూసుకునే అండ వున్నదనే పుట్టెడు నమ్మకంతో పుట్టిల్లు చేరటం నేరం! నిజంగా ఆడదాని బ్రతుకు కన్నవారి—కట్టుకున్నవారి దయాదాక్షిణ్యాల గుప్పిటలో వున్నది. నేనూ అదే ఆలోచిస్తున్నాను బావా! నా కాళ్ళమీద నేను నిలబడటమేలాగ? అని!'

సత్యలో ఆవేశం తప్ప ఆలోచన కనపడ లేదు.

'ఇలాంటి విషయాల్లో తొందర పనికి రాదు. ఎవరి అండా లేకుండా స్వతంత్రంగా బ్రతకటం అంత తేలికనుకున్నావా?' మందలించే ధోరణిలో అన్నాను.

'తేలికని ఎలాగంటాను?' బాధగా నవ్వింది.

'కేవలం నువ్వు స్వతంత్రంగా వున్నంత మాత్రాన నీ జీవిత సమస్య తీరిపోతుందా? ఇరవైరెండేళ్ళ ఈ చిన్నవయసులో వేదాంతాన్ని వంటబట్టించుకోవటం అంత సులభం కాదు.'

'వేదాంతాన్ని అర్థం చేసుకోవటానికి వయసుతో నిమిత్తంలేదు. కావలసినది బుర్ర. నాకన్నీ తెలుసు బావా! నాకుండే భయాలు నాకూ వున్నాయి.'

అంత ఆత్మవిశ్వాసంతోనూ — మొండి పట్టుదలతోనూ మాట్లాడే సత్యను ఏ రకంగా వాదించి నప్పించను?

'నేనతనితో మాట్లాడతాను. నిన్నిలా అన్యాయం చేస్తే ఎలాగని?'

'అలాంటి తెలివితక్కువ పని చేయకు. అతనేం వెళ్ళిపొమ్మన్లేదు. వుంటే పోషించే వాడే కదా. ఈ జీవితానికి ఒక అర్థం—గమ్యం కనిపించక— నేనే వచ్చేశాను ఇంక దీన్ని గురించిన తర్కం వదిలేద్దాం!' అయిష్టంగా చెప్పింది.

నాలుగురోజులు గడిచినా— తిరిగి దాన్ని గురించి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు సత్యవతి. మామయ్యతో జరిగింది చెప్పాను. కొంచెంసేపు పళ్ళకొరుక్కుని—

'ఇది నా కడుపున చెడబుట్టింది!' అన్నాడు. నేనేం మాట్లాడలేదు. తిరిగి ప్రయాణమై వచ్చేముందు రెండుమాటలు మాట్లాడాను సత్యతో.

'నే వెళ్తున్నాను సత్యా! నా సహాయం ఏదైనా కావాలంటే చెప్పు. చేస్తాను!' శంకరాన్ని దృష్టిలో వుంచుకుని అన్నాను.

'నిజంగానా?' అన్నది.

'నామీద నమ్మకం లేదా?'

'అయితే ఒక్కపని చేసిపెట్టు బావా! నాకేదైనా ఉద్యోగం...'

నాకు నవ్వొచ్చింది.


'నువ్వు చదివింది మ్యాట్రిక్ ఫైనల్. వచ్చిన మార్కులుకూడా తక్కువ. ఉద్యోగం అంటే ఊరికే వుందా?'

'నిజమే బావా!' అంటూ నిట్టూర్చింది 'టైపన్నా నేర్చుకోవాలని వుంది. నాన్నతో చెప్పి ప్రయోజనం లేదు ... ఒప్పుకోడు'

ఇంత నిస్సహాయతలో కూడా మనసు మార్చుకోటం ఇష్టంలేని సత్యను చూస్తుంటే నాక్కోపమొచ్చింది.

'సత్యా! ఇంకా నీ నిర్ణయం మార్చుకోవా?' అన్నా కాస్త తీవ్రంగా.

'నీకు బండికి టైం అయింది' అన్నది



గంభీరంగా:

సత్య మొండితనానికి ఒళ్లు మండి పోయింది.

'ఉద్రేకపు ఆవేశంలో నీకు తెలియటం లేదు. తర్వాత పశ్చాత్తాప పడతవు సత్యా! అప్పుడు ఏం ప్రయోజనముండదు.'

'ఆ పరిస్థితే వస్తే — నీకు తెలియ జేస్తాలే బావా!' అంటూ అక్కడినుంచి కదిలి వెళ్లిపోయింది.

నేను తిరుగుముఖం పట్టాను.

*　　　*　　　*

ఏలూరుకు తిరిగివచ్చిన నాలుగురోజుల తర్వాత సత్య వుత్తరం రాసింది. తన మన సంతా పరిచినట్టు. అది చదువుతుంటే నా మనసు అవ్యక్తమైన ఆవేదనకు లోనైంది. అప్పుడు ఆమె రాసిన వుత్తరం నాకింకా గుర్తే.

'బావా!

నువ్వంత కోపంగా వెళ్లిపోయిన తర్వాత— నేనెంతో బాధపడ్డాను. ఎతో సౌమ్యంగా ప్రవర్తించి వుండవలసిందని పించింది. కాని అప్పటికే నాలోని సహనం నాన్న అర్థంలేని ఆరాటంతో హారతి కర్పూరంలా హరించుకుపోయింది. నువ్వూ నాన్నకు మల్లే—చాదస్తంగా నాకు సలహా యిస్తుంటే— ఆవేశపడక తప్పలేదు. చిన్ననాటినుంచీ ఒకేచోట కలివిడిగా వున్నాం. నీ దగ్గరవున్న చనువు— అధికారం నాన్నదగ్గరకూడా నాకు లేవు. అమ్మ ఎలా వుంటుందో నాకసలు తెలీనే తెలియదు. నాకు బుద్ధితెలిసిన తర్వాత—సీతక్కయ్య అత్తవారింటికి వెళ్లిపోయింది మిగిలింది నువ్వూ — నాన్నా నువ్వు నాకాప్తుడివన్న భావన చిన్ననాటినుంచీ—నాలో నీరుపోసి నట్టు పెరిగి పెద్దదయింది. నన్ను అర్థం చేసుకోగలవాడివున్నావన్నదీమా — అవసరం వస్తే ఆదుకోగలవన్న నమ్మకం వుండేవి. కాని మొన్నటి నీమాటలు వింటూంటే నా నమ్మకాలన్నీవమ్మయి పోయినట్టు కుమిలి పోయాను. ఈనాటి యువతరానికే ప్రతి నిధిలాంటి నువ్వుకూడా- పాతకాలపు ఛాంద సభావాలతో 'తిరోగమనమే నిశ్శ్రేయం!' అని నాకు హితవు చెప్పేస్తూంటే — నవ్వాలో— ఏడవాలో తెలియని పరిస్థితయింది. ఆ క్షణంలో నిప్పై నాకు చాలాకోపం వచ్చిన మాట వాస్తవం. నాకు నేను తప్ప మరొకరు


కాపురగజ్జి ఆయింట్ మెంట్

SEL-TEX

PHARMA MED CO

పగ్గి-సూచ్ఛ్యపు మచ్చలు-బొబ్బలు-చలిపగుళ్లు-మొటిమలు

MFGRS:- PHARMA-MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-

ఏజెంట్లు, (1) సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్,
భావనారాయణ వీధి, విజయవాడ—1 (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్స్ (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం.ప్ర.)


# ఈగలు, బొద్దింకలు వాలితే ఆహారం చెడిపోతుంది




## ఫ్లిట్ చేసి వాటిని హతమార్చండి

ఫ్లిట్ ఎగిరే మరియు ప్రాకే పురుగులను రెండింటిని ప్రాణాంతకమైంది. పైగా అది ఇండ్లలో వాడటానికి సురక్షితమైనదని హామీ ఇవ్వబడింది. అందుచేత క్రిమి కీటకాలవల్ల బాధపడకండి, ఫ్లిట్ వాడండి.

ఎగిరే / ప్రాకే పురుగుల నుండి విముక్తికి అనువైన సాధనాలు:
(1) ఎర్రని డబ్బాలో ఫ్లిట్
(2) ఫ్లిట్ గన్
(3) వాడటానికి వీలుగా ఏరోసోల్ ప్యాక్‌లో ఫ్లిట్



## వాటిని ఫ్లిట్ చేయండి. వాటిని హతమార్చండి

(ప్రపంచ మంతటా లక్షలాది ప్రజలు సురక్షితంగా అదే చేస్తున్నారు!)

CMEF-33-152 TL

లేదు అనిపించేంతటి భయంకరమైన ఒంటరితనం నా కళ్ళముందు మెదిలింది.

బావా! ముఖాముఖి చెప్పుకోలేని— నిన్నే భావాల్ని ఇలా పరోక్షంగా స్పష్టం చేయటం తెలిక. అందుకే నీతో అప్పుడు చెప్పలేని కొన్ని విషయాల్ని ఇందులో రాస్తున్నాను. శంకరంతో గడిపిన నా వైవాహిక జీవితం తల్చుకుంటే ఇప్పుడు నవ్వు వస్తుంది! దిగులువేస్తుంది. నాపై నాకు జాలి కలుగుతుంది. ఈ జీవితానికి అర్థమేమిటి అనే వైరాగ్యం కలుగుతుంది.

అతన్ని పెళ్ళి చూపుల కొచ్చినప్పుడు చూశాను. బాగానే వున్నాడనిపించింది. 'ఏదైనా మాట్లాడదల్చుకుంటే మాట్లాడొచ్చు!' అన్నాడతను. నాకు అనంతమైన సందేహాలు ప్రశ్నలు వున్నాయి. కానీ అయిదు నిమిషాలు అది కూడా— మర్యాదల ముసుగులో కూర్చుని—ఏం అడగ్గలను? అడిగినా తీరిపోయే సందేహాలా అవి? అతని జీవితమేమిటో, వైఖరి ఎలాంటిదో - మనస్తత్వం, ప్రవర్తన ఇవన్నీ ఎలా తెలుస్తాయి? అతనితో కలిసివుండి చూడాలి. కలిసి వుండటానికి ఏదో ఒక బంధం వుండాలి. ఆ బంధం ఏమిటో నీకూ తెలుసు! తీరా ఆ బంధం పడిన తర్వాత—అతని జీవిత విధానం తెలుసుకుని ప్రయోజనమేమిటి? అనుకూలమైతే అదృష్టమే. సరిపడనిదైతేనే— అసంతృప్తి మొదలౌతుంది. శంకరం అలవాట్లేమిటో నీకు చెప్పాను. అవి చాలవూ?— ఆనందాన్ని తినేయటానికి? జీతం అందుకుంటూనే క్లబ్బుకు వెళ్తారు. ఆ వెళ్ళటం— వెళ్ళటం, తిరిగి మూడు రోజులకు దర్శనం! అప్పటికి అతని రూపం ఎలా వుంటుందో తెలుసా? పది లంఖణాలు చేసి జబ్బుపడిన వాడిలా గడ్డం పెరిగిపోయి ఈసురోమంటూ వుంటారు. అలా గెడ్డం పెరిగిన మగాణ్ణి చూస్తే నాకు పరమ అసహ్యం. అదలా వుంచి ఇంటికి రాగానే అయినా శుభ్రంగా వుండరు. వారం రోజులు శెలవు పెట్టి నిద్ర పోతారు అతని స్నానానికి నీళ్ళు పెట్టి— వంటచేసి అన్నీ అమర్చటమే నా డ్యూటీ. 'పతి దేవాయనమః' అనుకునేవాళ్ళకు అదే పరమానందంగా వుండొచ్చు. కానీ నాకు పతి దేముడూ కాదూ—దెయ్యమూ కాదు. నాలాంటి మనిషే. ఇంకా చెప్పాలంటే కొన్ని బలహీనతలున్న అతిసాధారణమైన వ్యక్తి.

# తిరిగిరాని వసంతం

తన బడలిక తీరగానే సాయంత్రం అందంగా ముస్తాబయి వెళ్ళిపోయే అతన్నిచూస్తుంటే— నాలో సందడించే భావాల్ని నీకెలాంటి మాటలతో తెలపాలో నాకు అర్థం కావటం లేదు. స్త్రీ ఎక్కువగా మానసిక ప్రపంచంలోనే జీవిస్తుంది. ఇంటివరకే పరిమితమైన ఆమె ప్రపంచంలో భర్త చుట్టూనే వూహాలు అల్లిబిల్లిగా అల్లుకుని వుంటాయి. అతని ప్రతి కదలికా ఆమెకు అవగాహన అయి వుంటుంది. అతని అపేక్షకోసం అర్రులు జాస్తూ—తనెంత మనస్ఫూర్తిగా అతన్ని అభిమానిస్తుందో—అంత ఆరాధనా కోరుకుంటుంది. అది కరువైననాడు మనసు ఎంత దెబ్బతింటుందో నాకు తెలిసింది. శంకరాన్ని గురించిన కొన్ని వివరాలు నీకిదివరలో చెప్పాను. నేను తొందరపడ్డానన్నావు! నేనెక్కడ తొందరపడ్డానో నువ్వే చెప్పు! ఎప్పటికప్పుడు అతని చర్యల్ని ఖండించి—'ఇదేం బాగులేద'ని చెప్పాలనిపించేది. అందుకు అవకాశం ఇచ్చేవాడు కాదు—ఇంట్లో నాకు ఏం లోటు లేదు! చీరలు—నగలు—డబ్బు! అన్నీ వున్నాయి. కానీ మనిషి సుఖానికివి వుపకరిస్తాయా?

'భర్తను విడిచిన ఆడది—ఒడ్డునపడ్డ చేప క్రిందే లెక్క!' అన్నాడు నాన్న. ఎంత పిచ్చినాన్న! అవును మరి! ఆయన రక్తంలో జీర్ణించుకుపోయిన భావాలు అవి. అమ్మ నోరెత్తి విప్పడన్నా—ఏదన్నా అంటే— కళ్ళురిమిచూసి—శివమెత్తినట్లు చిందులు తొక్కేవాడని—అత్తయ్య చెప్తూంటుంది. ఆయన సంస్కారం అది! అంతకంటే ఉన్నతంగా ఎలా ఆలోచించగలడు? పెళ్ళయే దాకా గుండెలమీద కుంపటిని! ఇప్పుడు నేనొక గుదిబండను!!

నా వ్యక్తిత్వాన్నీ — ఆత్మాభిమానాన్నీ కాపాడుకోవటంలో - ఇలాంటివి ఎదుర్కోక తప్పదని నాకు తెలుసు. 'మొగుణ్ణి వదిలి వచ్చి—నువ్వు పొందే సుఖం ఏమిట'ని అడిగింది సీతక్కయ్య. మొగుడు కొట్టినప్పుడు ఏడుస్తూ—లాలించినప్పుడు నవ్వుతూ—కోపగించుకున్నప్పుడు చిన్నబోతూ—పొగిడినప్పుడు పొంగిపోతూ కేవలం కీలుబొమ్మలాంటి పరాధీన బ్రతుకులోనే స్వర్గం వున్నదనే పిచ్చి నమ్మకాలతో వున్న సీతక్కయ్యకు నేనేం చెప్పేది? ఏం చెప్పినా అది అక్కయ్యకు విడ్డూరంగానే వుంటుంది. ఆలోచిస్తుంటే ఒక్కొక్కప్పుడు— మరీ ఒంటరితనం వణికించినప్పుడు — 'నేను తప్పు చేశానా?' అనే వ్యథ కలుగుతుంది.

'ఇంతమందినీ కాదని నేనెలా నిలువగలను? ఎలా బ్రతగ్గలను?' అనే భీతి కలిగినా నన్నునేనే నిలదొక్కుకుని సమాధాన పరచుకుంటాను. అయినా నాకీమధ్య దిగులువేస్తోంది బావా! నేను చేరాలనుకున్న ధ్యేయాన్ని చేరలేనేమో అనే అధైర్యం పీడిస్తోంది. నువ్వయినా — నాకు ధైర్యం చెప్పు బావా! 'నీకేం దిగులులేదు సత్యా! నేనున్నాను!' అనే భరోసా ఇవ్వలేవా? వుత్తరం వ్రాస్తావు కదూ?

సత్యవతి.'

దీనికి జవాబు వ్రాద్దామనుకున్నాను. తీరా వ్రాయబోయే టైముకు — ఏం వ్రాయాలో తోచలేదు. సత్యవతి నాకు అర్థం అయీ కాకుండా వుంది. ఆమెను స్నేహితురాలిగా ప్రేమించగలను — బంధువుగా అభిమానించగలను. కానీ... కానీ... సత్యను సపోర్టుచేసే స్థితిలో లేను. ఆర్థికంగా ఆమెకే సహాయమూ అక్కర్లేదు. మామయ్య బాగా వున్నవాడే. ఈ సమస్య నెలా పరిష్కరించాలో నా కర్థంకాకుండా పోయింది. నెలరోజులతర్వాత అనుకుంటాను గుంటూరులో నా స్నేహితుడి పెళ్ళి కాహ్వానం వచ్చింది మొదట్లో గ్రీటింగ్స్ పంపిస్తే సరిపోతుందనుకున్నాను. కానీ అతను నా డియరెస్ట్ ఫ్రెండ్ కావటం, 'నువ్వు గనుక పెళ్ళికి రాకపోయావో— ఈ జన్మకి నీకూ—నాకు సంబంధంలేదని గట్టి వార్నింగ్ ఇవ్వటంతో వెళ్ళక తప్పలేదు. మధ్యాహ్నలగ్నం! పెళ్ళితంతు ముగిశాక భోజనాలు పెట్టారు. తినివచ్చి విడిదిలో కూర్చున్న నాకు హఠాత్తుగా ఓ ఆలోచన తట్టింది. ఒక్కసారి శంకరాన్ని కలుసుకుంటే? అని. అనుకున్నదే తడవుగా ప్యాంటు — చొక్కా వేసుకుని — శంకరం అడ్రస్సు గుర్తుతెచ్చుకుంటూ బయల్దేరాను. ఆదివారం గనుక ఇంట్లోనే వుండి వుండాలి బ్రాడీపేట పద్నాలుగో అడ్డ రోడ్డులో— అయిదోలైనులో — నాలుగో ఇల్లో—అయిదోదో— సత్య చెప్పిన గుర్తు. మొదట్లో కాస్త తికమక పడినా — అతని

పేరూ, ఉద్యోగం చెప్పగానే—ఏవరో మహానుభావుడు ఇల్లు చూపించి పుణ్యం కట్టుకున్నాడు. తలుపు కొట్టాను. శంకరమే తీశాడు. నిద్రపోతున్నాడులా వుంది—మొహం మత్తుగా వుంది. ఆవులిస్తూ— 'ఏవరు కావాలండీ?' అన్నాడు.

'సత్య...' అన్నాను ప్రయత్నంగా.

అతని కళ్లు చురుగ్గా చూశాయి నన్ను.

'ఓహో! పట్టాభికదూ మీరు? రండి లోపలికి!' అంటూ వెనక్కి తిరిగాడు.

నేను ఇతగాడికి ఇంత ఇదిగా గుర్తున్నానా? ఆశ్చర్యంగా లోపలికి నడిచాను. పెద్ద గది. సోఫాలు—టీపాయ్—ఖరీదైన రేడియో — సీలింగ్‌ఫానూతో గది అందంగానూ — ఖరీదుగానూ వుంది. సోఫాలో కూర్చోమన్నాడు. మనసులో బెరుగ్గా వున్నా—హుందాగానే కూర్చున్నాను.

'ఇప్పుడే వస్తాను! ఒక్క నిమిషం కూర్చోండి!' అంటూ లోపలి గదిలో కెళ్లాడతను.

కిటికీ కర్టెన్లనూ—గోడమీది ఆయిల్ పెయింటింగ్సునూ—సీలింగ్ ఫాన్‌నూ చూస్తూ కూర్చున్నాను కొంతసేపు. హఠాత్తుగా నా దృష్టి టేబిల్‌మీద వున్న ఫోటో స్టాండ్‌లోని అందమైన యువతి ఫోటోపై పడింది. బహుశ అది వనజదేమో! దాన్ని చూస్తూ సత్యమాటల్ని గుర్తు తెచ్చుకుంటూ కూర్చున్నాను. శంకరం వచ్చాడు. ఫ్లాస్కూ— కప్పులతో.

'ఇప్పుడివన్నీ ఎందుకండీ? ఇంతకుముందే భోజనం చేసి వచ్చాను.' అన్నా ఇబ్బందిగా.

'పర్వాలేదు! కాఫీయే కదా!' అంటూ కప్పుల్లోకి వంచి నాకొకటి ఇచ్చి—తనొకటి తీసుకున్నాడు సబ్బుతో ముఖాన్ని కడుక్కొచ్చినట్టున్నాడు. శాండల్ పరిమళం సన్నగా వస్తోంది. తల నీట్‌గా దువ్వుకుని వున్నాడు.

'ఎక్కడ వర్క్ చేస్తున్నారిప్పుడు?' అంటూ ప్రశ్నించాడు.

చెప్పాను. ఆఫీసుపని గురించీ — జీతాలు పెళ్ళిళ్ల గురించీ— కొంచెంసేపు సంభాషణ జరిగింది.

'సత్య ఇక్కడ వుందనుకుని వచ్చారా?' అన్నాడతను.

అంత సూటిగా అడిగేసరికి— జవాబేం తోచక తడబడిపోయాను.

'నా ఫ్రెండ్ పెళ్ళికి వచ్చాను!' అన్నా నన్ను నేను నిలదొక్కుకుని.

'సత్య నేనూ విడిపోయి కొన్నినెలలయింది! అంటే చట్టబద్ధంగా కాదనుకోండి!'

'అవును...విన్నాను!' అన్నా— విచారంగా ముఖం పెట్టి.

'సత్యను కలుసుకున్నారా?' అడిగాడు.

'అవునండీ! నెలరోజులవుతుంది. మామయ్య దగ్గరకెళ్లొచ్చాను.'

'సత్యకు — మీదగ్గర చాలా చనువనుకుంటాను!' అన్నాడు నా కళ్లల్లోకి కుతూహలంగా చూస్తూ.


'ఎందుకలా అడిగారు?' అన్నా — అనుమానంగా.

'ఎందుకంటారా? సత్యా — నేను మాట్లాడుకొన్న సందర్భాల్లో — ప్రతి మూడోమాటలోనూ మీరు వినిపిస్తూ వుంటారు! మీ గురించి చాలా చెప్తుండేది సత్య!'

నా గుండెలెందుకో దడదడమన్నాయి. 'నా గురించి ఇతనికి ఏం చెప్పివుంటుంది సత్య?'

అనే ఆందోళనాయుతమైన ఆసక్తి — నన్ను తినేయటం మొదలెట్టింది. నా ఇబ్బంది నతను గమనించినట్లు లేదు.

'ఆమె చాలా ఫార్వర్డ్! నేనూ — నా ఇల్లూ—నా పద్ధతులూ తనకి నచ్చలేదుట. ప్రపంచంలో చాలా సుఖాలు వున్నాయి.



# తిరిగిరాని వసంతం

కానీ ప్రతిమనిషీ అన్నింటినీ పొంద గలుగుతున్నాడా? ఏదైనా మనను సరిపుచ్చుకోవటంలో వున్నది.'

ఇంత సౌమ్యంగా — తార్కికంగా మాట్లాడే ఈ శంకరాన్నా—సత్య కాలదన్నుకున్నది?

'వనజ మీ ఆఫీసులో స్టెనో అను కుంటాను?' అడిగాను — ఇంతదాకా వచ్చిన తర్వాత వెనుకాడటమెందుకని.

అతని ముఖంలో త్వరితంగా రంగులు మారాయి.

'ఓ...సత్య చెప్పిందా? జెలసీ. సత్య కెంతో జెలసీ. చూడండి! మిమ్మల్ని సత్య అభిమానిస్తుంది. మా వివాహమైనాక కూడా మీమీద ఆరాధన పోలేదు. అలాగని ఆమెమీద నేనేం కోపగించుకోలేదే? అది ఆమె వ్యక్తిగత విషయ మనుకున్నాను. అలాగే నా కవేకమైన వ్యాపకాలుంటాయి. తనుండే హద్దుల్లో తనుండమంటాను. కానీ ఆమె నా స్వవిషయాల్లో కలుగజేసుకుని — తనకేదో అన్యాయం జరిగిపోతు న్నట్లు ఉద్రేకపడిపోయేది. సరే. ఇప్పుడవన్నీ అప్రస్తుతమనుకోండి!'

'మా ఇద్దరి చనువును మీరు అపార్థం చేసుకుంటున్నారు. మొదటినుంచీ మేము ఒకేచోట పెరగటంనుంచి బాగా చనువు—స్వతంత్రం. అంతేగానీ—మీరనుకుంటున్న భావాలేం లేవు.' ఆవేశం తోసుకురాగా కాస్త తీవ్రంగానే అన్నాను.

'అయితే మీరు సత్యను సరిగ్గా అర్థం చేసుకోలేదన్నమాట!' అంటూ నవ్వాడు.

నా వంటిమీద తేళ్ళు—జెర్రులూ పాకి నంత కలవరం పుట్టింది. 'నేరకపోయి వచ్చానా బాబూ!' అనిపించింది.

'అదేం లేదు—సత్య అభిమానాన్ని మీరు పొరపాటుగా అర్థం చేసుకున్నారు!' అన్నా మొండిగా.

'దట్సాల్ రైట్! మీరెందుకిలా ఎక్సైట్ అవుతున్నారు? సత్యంటే మీకు మాత్రం అభిమానం లేదూ? పోని అలాంటి అభిమానమే నాకు వనజపై వున్నదనుకోరాదూ?' అన్నాడు. అతనితో మాట్లాడటం కష్టం అనిపించింది.

'తప్పు సత్యలోనే వుందనుకుందాం! సత్య అవివేకాన్ని మన్నించి — తిరిగి ఆమెతో సుఖంగా వుండలేరా?' సౌమ్యంగా అడిగాను.

'ఏమిటీ? సత్య తిరిగి నాతో కాపురం చేస్తుందా? అసంభవం! చెప్పానుకదూ? మీరు ఆమెను సరిగ్గా అర్థం చేసుకో లేదని!' తమాషాగా నవ్వాడు.

అతని నవ్వు నన్ను గేలి చేస్తున్నట్లు ఫీలయ్యాను. నాలో పట్టుదల హెచ్చింది.

'ఒకవేళ ఆమె అంగీకరిస్తే—మీ పొజిషన్ ఏమిటి?'

'నిరభ్యంతరంగ! సత్యపై నాకేం ద్వేష మనుకున్నారా? కాకపోతే అనవసరంగా నన్ను అల్లరిపెట్టి—పిల్లీగా ప్రవర్తించిందని కోపం!'

శంకరంలో ఏదో ఔన్నత్యం కనిపించింది నాకు. ఇంత విశాలంగా—ఉదారంగా వుండే ఈ శంకరంలో సత్యకేవో అసంతృప్తులు: తన్ను కాదని తిరస్కారంగా వెళ్లిన ఆడదాన్ని—తిరిగి స్వీకరించే సంస్కారం ఎంత మందికి వుంటుంది? శంకరంపై నాకు గౌరవభావం కలిగింది.

'వస్తానండీ! వీలైతే సత్యను ఈ నెలాఖరులోగా వెంటబెట్టుకుని తీసుకొస్తాను.' లేచి నిలబడి నమస్కరిస్తూ ఆత్మవిశ్వాసంతో అన్నాను.

'వీలుకాకపోతేమాత్రం—చట్టరీత్యా విడాకులు పొందితే మంచిదని చెప్పండి! ఇరువురికీ క్లైన్ స్లేయర్ అవుతుంది' అంటూ అతను గుమ్మందాకా వచ్చాడు. అతని మాటలు నా మనసును వికలపరిచినయి. సత్యమూర్ఖత్వానికి—అపరిమితమైన కోపం ముంచుకొచ్చింది.


(ఇంకా ఉంది)

---

## భారతీయ చిత్రకారులు

రచన, చిత్రాలు: కాశీపు సోమరాజు

### ఉషా భల్లా



(జననం: 1941) ఈమె బాల్యం నుంచే పెయింటింగ్ ప్రారంభించేరు. సిమ్లాలో ఉంటున్నారు. ఆక్లాండ్ స్కూల్లో చదివేరు. తన తల్లి నుంచి వీరికీ చిత్రకళ వారసత్వరూపంలో సంక్రమించింది.

ఈమె చిత్రాలు చాలా ప్రదర్శనలు పొందేయి. లండన్‌లో గల సర్ జాన్ కేస్ కాలేజీకి కూడా వీరి చిత్రాలు పంపబడ్డాయి. ఆ కాలేజీ ప్రిన్సిపాల్‌కి ఆ చిత్రాలు బాగా నచ్చేయి. ఫలితంగా ఈమెకు ఆ కాలేజీలో స్టయిఫండ్ లభించింది, చిత్రకళా శిక్షణ పొందింది. లండన్‌లోను, ప్యారిస్‌లోను ఈమె చిత్రాలు ప్రదర్శింపబడి బహు ప్రశంస అందుకున్నాయి.

1966 నుంచి బొంబాయిలో ఈమె చిత్రాలు మూడుసార్లు ప్రదర్శించబడ్డాయి. ప్రకృతిని, ప్రకృతిలోని 'మూడ్స్'ని ఈమె చిత్రిస్తారు. ప్రకృతిలోని సంగీత స్పందనన్ని చిత్రించడానికి నేను ప్రయత్నిస్తాను ఈమె అంటారు. వీరి చిత్రాలు ఈమె ఈ మాటల్ని నిజమని ఋజువు చేస్తున్నాయి.




# తిరిగిరాని వసంతం

గొల్లపూడి రాజ్యలక్ష్మి

(గత సంచిక తరువాయి)

ఏలూరు తిరిగి వచ్చినాక— సత్యకో సుదీర్ఘమైన లేఖ వ్రాస్తూ — శంకరం గుణగణాలు పొగడి—అతని ఔన్నత్యాన్ని స్తుతించి—అతని సంస్కారాన్ని మెచ్చుకొని —'అలాంటి ఆదర్శపురుషుడిని అర్థం చేసుకోకపోవటం నీ దురదృష్టం' అంటూ జారిపడి — పరిపూర్ణమైన వ్యక్తులు ఎక్కడా వుండరు—ఏదో ఒక బలహీనత ప్రతి మనిషికీ వుంటుంది. అది సరిపుచ్చుకుని బ్రతకటం నేర్చుకోవాలని హితోపదేశం చేస్తూ—శంకరానికి—నాకు మధ్య జరిగిన విషయాల్ని వ్రాసి—నేను చేసిన వాగ్దానాన్ని వివరించి—'నీకు నీ భర్త తర్వాతనే ఎవరైనా! అతన్ని కాదని నువ్వేమీ చేయగలిగింది లేదు! ఇప్పటికైనా నీ మనసు మార్చుకుని — గుంటూరు ప్రయాణానికి సిద్ధమై వుండు! నేను వీలు చూసుకుని వస్తా'నంటూ కర్తవ్యాన్ని ఉపదేశిస్తూ ముగించాను. ఉత్తరాన్ని పోస్టులోవేసి—నా ఉత్తరాన్ని—నన్నూ సత్య లక్ష్యపెట్టి—విలువ తప్పక ఇస్తుందనే నమ్మకంతో వున్నాను. తర్వాత పదిరోజులకనుకుంటాను. సత్య దగ్గరినించి సమాధానం వచ్చింది.

'బావా!

నా మనసు నీ ముందు పరిచాను. నా సంతోషాల్ని సుఖాల్ని—ఆవేదనల్ని అన్నీ నీకు విశదపరిచాను. నువ్వు నాకెంతో ఆత్మీయుడివనీ — సన్నిహితుడివనే నమ్మకంతో. కానీ—నా దురదృష్టం! ఎంతో మంచి మనసుగల నువ్వుకూడా ఛాందసుడి వయ్యావు! బావా! నన్ను అజ్ఞాపిస్తున్నావా? శంకరంతో తిరిగి సంసారం కొనసాగించటం నాకేమాత్రం ఇష్టంలేదు. ఇష్టంలేని పని నేను చస్తే చెయ్యను. నిన్ను చూస్తుంటే నాకు జాలి—నవ్వు కలుగుతున్నాయి. ఒక విధంగా నువ్వు అమాయకుడివి కూడా. శంకరం తిరిగి నన్ను స్వీకరిస్తానని అన్నాడని లకాశాని కెత్తే శాపు అతన్ని! అందులోని పరమార్థం నీకు తెలియదు. నేను ఓటమి నంగీకరించి—అతని దగ్గర కెళ్ళటంలో — తన గెలుపే వుంది. 'నేను తొందరపడ్డాను'! అని అభిమానం చంపుకుని అతనితో జీవితం కొనసాగించటమంత ఘోరపరాజయం వేరేమీ లేదు. ఒక వేళ ఆపరిస్థితి వస్తే అంతకంటే చావు మెరుగనుకుంటాను. ఎందుకంటావా? ఇప్పటికే ఒకరిపై ఒకరికి సదభిప్రాయం పోయింది. గౌరవం — నమ్మకం అసలు లేవు. పైగ దురభిప్రాయం, కోపం—అసహ్యం — చీదర! ఇవన్నీ దాచుకుని ఎలా జీవితాన్ని కొనసాగించాలి? ఇదేమన్నా ఒక రోజా — రెండు రోజులా? కళ్ళు మూసుకుని అయిష్టాన్ని మింగి గడిపేయటానికి? జీవి

తాంతం ఒకరి నొకరు అల్లుకుని — మధురోహలు నింపుకుని సాగించాల్సిన జీవన యాత్ర! అతనిమీద ఏ కొంచెమైనా అనురాగం; అతని తలపుల్లో ఏ మాత్రమైనా—పులకింత వున్నా నేనన్నీ సహించి వుండిపోయేదాన్నేమో! తన బలహీనతల్ని ఒప్పుకుని అసహాయతని వెల్లడించివుంటే— కించిత్తయినా సానుభూతిని కలిగి — అర్థం చేసుకోటానికి ప్రయత్నించి వుండేదాన్నేమో!

బావా! ఒక్కమాట! శంకరానికి— వనజతోడిదే లోకమైనా—సహించివుండమని సలహా ఇస్తున్నావే! — నేనే అతని పరిస్థితిలో వుంటే— ఏంసలహా ఇచ్చివుండేవాడివి? అవును బావా! నువ్వు మగాడివి! తరతరాల పురుషుల రక్తం నీలోనూ వున్నది! నువ్వు ఇంతకంటే వున్నతంగా — సానుభూతిగా — సంస్కారవంతంగా ఆలోచిస్తావనుకోటం నా భ్రమ! నాకు నిజంగా సహాయం చేయాలనివుంటే — నేనంటే నీకు నిజంగా అభిమానముంటే — నన్ను నీదగ్గరికి తీసుకెళ్లు! నువ్వు నిజమైన సంస్కర్తవైతే— నా జీవితాన్ని నేను తీర్చిదిద్దుకోగలస్థాయిని కలుగజేయి! అంతేకాని — ఇష్టంలేని మగడితో కాపురం చెయ్యమనే సలహాలు మాత్రం ఇవ్వకు!

సత్య.'

సత్య సమాధానంతో నా తల బొప్పి కట్టినట్లయింది. ఇంక ఆమె విషయాల్లో ఐక్యం కలిగించుకోకూడదనుకున్నాను. ఆమెపై — నిష్ఠురమైనభావం, కోపం— నిస్పృహ—నామాటల్ని తీసివేసిందనే కసీ ఏర్పడి చాలారోజులు ఉత్తరాలు రాయలేదు. పండుగ శలవుల్లో అమ్మ — నాన్నల దగ్గరకెళ్లొచ్చేవాడిని! సంక్రాంతి పండక్కి వెళ్లి వచ్చాడనుకుంటాను అమ్మ అన్నది.

'సత్య ఇంత తెగించిపోయిందేమిట్రా?' అంటూ విడ్డూరంగా.

'దాని సంగతి నాకు చెప్పకు!' అన్నా— ముఖాన గంటు పెట్టుకుని.

'అదేమిటి? మీ ఇద్దరిదీ ఒక్కప్రాణం కదూ?'

'ఆఁ...ఏం ప్రాణం? ఒకరంటే ఒకరికి విలువపోయిన తర్వాత!' అన్నా విరక్తిగా.

అదేం వినిపించుకోనట్టు తన ధోరణిలో అన్నది.

'అన్నయ్య సిగ్గుపడి కూర్చున్నాడు—దాన్నిగురించి. ఇలాంటివాళ్లు కడుపున పుట్టటం ఏంత పాపం చేసుకుంటేనో. అయినా కట్టుకున్నవాడిని కాదని ఈవిడేం చేస్తుందిట? ఇంకా నయం... 'వయసులో తేడా లేకపోతేమటుకేం? నీకొడుక్కి చేసుకోరాదుటే?' అంటూ అడిగాడన్నయ్య. ఏంత అప్రతిష్ట తప్పిపోయింది! దాన్ని చేసుకుని వుంటే తలెత్తుకు తిరిగేవాళ్ళమేనా?'

ఉలిక్కిపడ్డాను. 'ఏమిటీ సత్యను నాకిస్తానని మామయ్య అడిగాడా? నాకెప్పుడూ చెప్పలేదేం?'

'ఇందులో ఏముందని చెప్పటానికి? ఏమైనా జరిగే విషయాలైతే అనుకోవచ్చు. అది సరేగానీ—ఒరే పట్టాభీ! మొన్న రాజమండ్రి నుంచి సుబ్బరామయ్యగారనీ—పెద్ద ఉద్యోగస్తుడట! — కారేసుకొచ్చాడు—నీకు పిల్లనిస్తానంటూ. పి. యు. సి. ప్యాసయిందిట! చక్కదనాల చుక్కట! పైగా వీణ కూడా నేర్చుకుందిట. ఇవన్నీ అలా వుంచి పదివేలిస్తాడట కట్నం! ఎలాగూ రానే వచ్చావు - మరో రెండురోజులు శలవు పెంచేసేయి. పిల్లను చూసి రావచ్చును!' అంటూ సమాధానంకోసం ఎదురు చూడకుండా తన పనిలో మునిగిపోయిన అమ్మ వైపు చూస్తుండిపోయాను. ఆశ్చర్యం— విభ్రాంతి—చిరాకు నన్ను చుట్టుకుపోయినయి. నమ్మలేకా—నమ్మకుండా వుండలేకా పోతున్నాను.

'సత్యను...నాకిస్తానని...అయితే సత్యకు నాపై వుండేది ఆరాధనా? నన్ను ప్రేమిస్తున్నదా? ఆమె ఉత్తరాల్లో అక్కడక్కడా తొంగిచూసే భావాలివేనా? అందుకే శంకరం అలా అన్నాడా? భగవాన్...ఏమిటిది? నన్నెక్కడికి లాక్కుపోతున్నావు? దీని పర్యవసానమేమవుతుంది? వున్న రెండు రోజులూ అన్యమనస్కంగానే గడిచిపోయినయి. మరో రెండురోజులు వుండమని అమ్మ గొడవ పెట్టింది. కానీ ఇప్పుడు వీలవదని నచ్చచెప్పి తిరుగుముఖం పట్టాను. నాలో ఏదో చెప్పలేని- నీరసం!

'తనకు నిజంగా మామయ్య అడిగిన విషయం—అప్పుడే తెలిసివుంటే ఏం చేసి వుండేవాడు? సత్యను...చేసుకుని వుండేవాడా?' ఈ ప్రశ్న తెగటం లేదు.

తర్వాత ఎప్పుడైనా—సత్య, నేను గడిపిన రోజుల్ని గుర్తుకు తెచ్చుకున్నప్పుడు మామూలుదృష్టితో చూడలేకపోయాను. అప్పటి సత్య స్నేహంలో — మాటల్లో— చూపుల్లో—నవ్వుల్లో ఏవో అర్థాలు కనిపించసాగాయి. సత్య రాసిన ఉత్తరాలు తిరిగి చదువుకుంటే—ఏవేవో కొత్త భావాలు గోచరించసాగాయి. 'ఏమిటిది? నేను చూసే దృష్టిలో వుందా ఆ మార్పు? లేక ఆమె మనోభావాలేనా? నేను...నేను సత్యను సరిగ్గా అర్థం చేసుకోలేదా?' ఒక్కసారి సత్యతో మనసువిప్పి మాట్లాడాలనిపించింది. కానీ అదెలా? ఆమెకు నాకు మధ్య శంకరం పెట్టనిగోడలా వున్నాడు. శంకరం విషయంలో ఏవో సలహాలివ్వబోయి— సత్య దృష్టిలో చులకనైపోయానేమో కూడా. అంతవరకూ సత్యపై వుండే తిరస్కారం కరిగిపోసాగింది. పైపెచ్చు సానుభూతితో ఆమె మనస్తత్వాన్ని—ఆలోచనల్ని—అర్థం చేసుకోవాలనిపించింది. సత్యను చూసి చాలా రోజులైంది. ఆమెకేదైనా సాయం చేయగలిగితే? అసలు సహకారం ఏ రూపంలో ఇవ్వాలి? ఆమెకు ఉద్యోగం ఇప్పించే పరపతి నాకు లేదు. నిజానికి మామయ్య వ్యాపారంలో బాగానే సంపాదించాడు. సత్యకు డబ్బు ఇబ్బంది ఎప్పుడూ లేదు. కానీ ఆమె తన ఆత్మగౌరవాన్ని నిలుపుకోవాలనుకుంటే —ఒకరిమీద ఆధారపడి వుండకూడదు. సత్య టైపు పరీక్షలు కొన్ని ప్యాసయితే— ఎక్కడైనా ఉద్యోగంకోసం ప్రయత్నించవచ్చు. వున్న వూళ్లో మామయ్య ఒప్పుకోడు. ఇకపోతే ఇక్కడికి వచ్చి...! నేనొంటరిగా వున్నాను. బ్రహ్మచారిగాడిని. ఒక రూము తీసుకొని కాలక్షేపం చేస్తున్నాను. ఇక్కడికి సత్యను పిలిపిస్తే— ఇబ్బందిమాట అటువుంచి—నలుగురూ కథలల్లేయగలరు! నన్ను గురించి—ఆమెను గురించి—హేళనలు — విసుర్లు ఆఫీసులో భరిస్తూ కూర్చోవాలి. అంత నిబ్బరం నాకుందా? ఆలోచనల్లో వున్నంత సౌలభ్యం —ఆచరణలో ఏంత కష్టసాధ్యమో అర్థమైంది.

నాన్న—మామయ్యకు తరుచుగా గుండె నొప్పి వస్తోందని — మంచంలో నుండి లేవటంలేదని జాబు వ్రాశారు. చాలారోజులైంది వాళ్లను చూసి. ఈ మధ్యలో

# తిరిగిరాని వసంతం

ఉత్తరాలు కూడా లేవు. ఇప్పుడీ ఉత్తరం చూడగానే మనసు నిలువలేదు. వెంటనే బయల్దేరాను

మామయ్య మంచంపక్కన సీత వదిన కూర్చుని విసురుతోంది నెమ్మదిగా. మంచానికి అంటుకుపోయిన మామయ్యని చూస్తుంటే కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగినయి

'ఎలావుంది మామయ్యకు?' అడిగాను మెల్లిగా.

సీత వదిన నిట్టూర్చింది.

'ఇప్పుడే కాస్త నిద్రపట్టింది!' అన్నది.

స్నానంచేసిన తర్వాత స్థిమితంగా కూర్చుని — 'సత్య ఏదీ?' అంటూ ప్రశ్నించాను.

సీత వదిన మొహం చిట్లించుకుంది.

'మేడమీదే వున్నది! నాన్న దాన్ని గురించిన దిగులుతోనే కుమిలిపోతున్నాడు. ఎంతమంది చెప్పినా — అది తన మొండి పట్టు విడువదు! ఇక్కడ ఇలా అందరి చేతా నాలుగుమాటలూ అనిపించుకోటం దానికేం సుఖమో నాకర్థం కావటం లేదు.'

నాకు మౌనమే శరణ్యమయింది.

'ఒరే పట్టాభీ! నువ్వైనా చెప్పు! నేనేదైనా నెమ్మదిగా చెప్పబోతే పాతకాలపు దాన్ననీ చాదస్తం అనీ తీసి పారేస్తుంది. ఆడదానికి మొగుడిని మించిన పెన్నిధి ఏముంటుందిరా? పసుపు-కుంకుమల కంటే వేరే సౌభాగ్య మేముంది? ఎలాంటివాడైనా కానీ — భర్త నీడలో వున్న ఆడదానికి ఎంత గౌరవం వుంటుంది! ఎంత సానుభూతి వుంటుంది!! అది పోగొట్టుకుంటే ఎవరికి నష్టం? మాట్లాడవేం? నే చెప్పేది సబబుగా లేదా?'

సీత వదిన ఉద్వేగంతో నిలదీసింది.

ఏం మాట్లాడను? సీత — సత్యవతులు రెండు విభిన్న సంస్కృతీ స్రవంతు లనిపించింది. సీతవదిన పూర్వాచార — సంప్రదాయ సిద్ధాంతాల ప్రతీక అయితే — సత్యవతి 'నాకూ కోరికలు— ఆశలు వున్నాయి. ప్రేమ — అనురాగం— ఆదరణ- గౌరవం ఇవ్వటమే కాదు — పుచ్చుకొనే అధికారం కూడా వున్నది. ఆడది బానిస కాదు—కోరికల శిఖరం' అని నొక్కి చెప్పే నేటి- ఆత్మ విశ్వాసంతో తలెత్తి బ్రతికే ధీరమహిళ. ఎవరి నమ్మకాలు వాళ్ళవి! ఎవరి విశ్వాసాలు వాళ్ళవి. ఖండించటానికి నేనెవర్ని? ఆఫ్టరాల్ మగాణ్ణి!

'అవునురా! నా పిచ్చిగానీ — నువ్వేం చెప్తావు? పద! ఎప్పుడనగా తినొచ్చావో— భోజనం చేద్దువుగానీ...' అంటూ లేచింది సీతవదిన. అవిడ పిల్లలు వంటింట్లో గోల పెడుతున్నారు అన్నాలకోసం. వెళ్ళి మందలించింది. 'తాతయ్య లేస్తాడ్రా!' అంటూ—వంటావిడ సుబ్బమ్మగారు — కంచాలు సిద్ధం చేస్తోంది. నాకు ఆకలిగా లేదు. నిర్మలమైన తటాకంలో బెడ్డ విసిరినప్పటి కల్లోలం!

అత్తయ్య పోయినతర్వాత చాలారోజులు దిగులుపడిపోయిన మామయ్య — ఇద్దరు కూతుళ్ళనూ చూసుకుని ఆ దుఃఖాన్ని దిగమింగాడు. వాళ్ళ భవిష్యత్‌కోసం — సుఖం కోసం బ్రతుకుతూ జీవితాన్నీడుస్తున్నాడు. ఇప్పుడీ తుఫాను. సత్యవతి మేరుపర్వతమంత సమస్యతో కళ్ళముందు నిలిచేసరికి— ఆయన తట్టుకోలేకపోయాడు. మానసికంగా క్రుంగిపోయి ఇలా మంచం పట్టివుంటాడు. ఇదంతా సత్యవల్లనే కదా! అనిపించింది. మామయ్యదగ్గరకెళ్ళి విసురుతూ కూర్చున్నాను చాలాసేపు. మధ్యలో సీత వదిన భోజనానికి రమ్మన్నా వినిపించుకోలేదు. మామయ్యకు మెలకువ వచ్చినట్టుంది — మూలగడం మొదలెట్టాడు. కళ్ళకు చెయ్యి అడ్డంపెట్టుకుని చూస్తూ 'ఎవరూ?' అన్నాడు.

'నేనే మామయ్యా!'

'పట్టాభీ?'

'ఊఁ!' లేచి ఆయన ప్రక్కలో కూర్చున్నాను.

'బొత్తిగా ఇలా అయిపోయావేమిటి మామయ్యా?' అన్నా మెల్లిగా.

'ఇంక నేను బ్రతకనురా! నా పని అయిపోయింది!' ఆయన కళ్ళల్లో తడి కనిపించింది.


'ఛ! వూరుకో మామయ్యా! అవేం మాటలు?'

'కాదురా పట్టాభీ! నిజమే చెప్తున్నాను.' అంటూ నా చేతులు రెండూ తన చేతిలోకి తీసుకున్నాడు.

'సత్య గురించే నా దిగులు!' కంపించింది గొంతు.

'ఎందుకు మామయ్యా దిగులు? దిగులుపడితే సమస్య తీరిపోతుందా? పెద్దవాడివి...అన్నీ తెలిసినవాడివి...మనస్సు దిక్కపట్టుకోవాలిగానీ...'

నిట్టూర్చాడు, 'నీకు తెలియదురా పట్టాభీ! అది ఎంతటి రంపపుకోతో. దాని జీవితమంతా అలా మోడుగానే నిలిచిపోతుందనుకుంటే...' రుద్ధమైంది గొంతు.



'ఏదో చిన్నతనం! ఎప్పటికైనా సత్య మనసు మారుతుంది. శంకరం దగ్గర కెళ్ళింది. దీన్ని గురించి ఇంత కుమిలి పోవటం ఎందుకు? ఏం ఫర్వాలేదు అనే ధైర్యంతో తానక బ్రతకాలిగానీ......!'

'అయ్యో! నీకెలా చెప్పేదిరా? శంకరం మరో వివాహం చేసుకున్నాడు.'

అదిరిపడి మామయ్య కళ్ళల్లోకి చూశాను. లోతుకుపోయి—జీవం ఆరిపోయి నట్లున్న ఆ గాజు కళ్ళలో నీరు ఉబుకు తోంది.

'అదెలా?' అన్నా అయోమయంగా చూస్తూ.

'సత్యే అనుమతి పత్రం రాసిచ్చింది. చేజేతులా తనమెడకు తానే ఉరిత్రాడు బిగించుకుందిరా! ఈ మొండిఘటానికి ఏం పూనిందో నా కర్థం కావటంలేదు.'

నాకు నోటమాట రాలేదు. మామయ్య కెలా ధైర్యం చెప్పాలోకూడా తెలియటం లేదు. వెర్రివాడిలా ఆయనవంక చూస్తుండి పోయాను. 'సత్య ఇంత పని చేసిందా? అయితే శంకరం పెళ్ళి చేసుకున్నాడా? అవును మరి! ఇంతకాలమని ఎదురు చూస్తాడు? మగాడెలాంటి వాడయినా ఈ రోజుల్లో పెళ్ళికావట మెంతసేపు? ఇక సత్య జీవితం...?'

'ఒరే పట్టాభీ! నాకోమాట ఇవ్వ గలవా?' దీనంగా చూశాడు మామయ్య.

ఏమిటన్నట్లు చూశాను.

'మూర్ఖపు పట్టుదలతో—తన జీవితా న్నలా తగలబెట్టుకుంది. ఇప్పుడు తెలియదు తనకు జరిగిన—నష్టం! తెలిసిన తర్వాత ఏమీ ప్రయోజనం వుండదు. ఆడపిల్ల! ఈ సంఘంలో ఒంటరిగ ఎలా బ్రతుకు తుందిరా?' ఆగాడు. కొద్దిగ ఆయాసం మొదలు పెట్టింది. సీతవదిన ఎప్పు డొచ్చిందో... 'ఎక్కువగా మాట్లాడకు నాన్నా! చూశావా? మళ్ళీ ఆయాసం వస్తోంది? పట్టాభితో తర్వాత మాట్లా డొచ్చులే. కళ్ళుమూసుకు పడుకో!' అన్నది మందలింపుగా.

'నన్నిప్పుడు ఆపకు సీతా! ఆపి నాన్నదో చెప్పబోతుంటే మాట్లాడవద్ద న్నాను! పాపిష్టిదాన్ని!' అని తర్వాత జుట్టుపీక్కున్నా ఫలితం వుండదు!'

సీత అవాక్కురాలై తండ్రివంక





MFGRS: PHARMA-MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-60-NB

ఏజెంట్లు: (1) సిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్,
భావనారాయణ వీధి, విజయవాడ—1 (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్స్ (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం.ప్ర.)



మీ కేశ సంపదకు

జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా-దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికి. చల్లదనానికి. దానికదేసాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.

రీటా




* స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

పీటో కంపెనీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు

చూస్తూండిపోయింది.

'పట్టాభీ! నాకు మగ పిల్లలు లేని కొరతను — నిన్ను చూసి తీర్చుకున్నాను. నువ్వుకూడా కన్న కొడుక్కన్న మిన్నగా అభిమానిస్తూ వచ్చావు. ఇది ఏ జన్మలోనో నేను చేసుకున్న పుణ్యంరా! మీ అమ్మ ఒప్పుకోలేదుగానీ — ఒప్పుకొనివుంటే మీ ఇద్దరికీ పెళ్లి చేయాలనే తలపు నాకు చిన్నప్పటినుంచీ వున్నది.— సరే దైవలిఖితం ఇలా వున్నది! సత్యవతంటే నీకు చిన్నప్పటి నుంచీ మమకారం! ఆ ఆశతోనే అడుగుతున్నాను. అది ఏ అఘాయిత్యం చేసుకోకుండా చూడాలి!'

'సత్యను గురించి నీకేం బెంగ అఖర్లేదు మామయ్యా! తను చాలా పట్టుదలగలది. అనుకున్నది సాధించి తీరుతుంది. తన జీవితాన్ని తానే చక్కదిద్దుకోగలదు. అదలా వుంచి మేమంతా వుండగా సత్యకేంలోటు? నువ్వు మనశ్శాంతిగా పడుకో. అన్నీ చక్కబడతాయి.' నాకుతోచిన నాలుగు ముక్కలూ సానునయంగా పలికి అక్కడినుంచి లేచి— వరండాలోకొచ్చాను. ఆరుబైట మంచాల మీద సీతవదిన పిల్లలు నిద్రపోతున్నారు. చంటిదాన్ని కాబోలు వుయ్యాల్లోవేసి వూపుతోంది సీత.

'అత్తయ్యకూ—మావయ్యకూ ఉత్తరం రాయరా పట్టాభీ! నాన్న పరిస్థితిచూస్తే ఇలావుంది—సత్యపరిస్థితి చూస్తే అలావుంది! నాకేమిటో కాళ్లూ చేతులూ ఆడటం లేదు!' అన్నది నావైపు చూస్తూ.

'ఏమన్నాడు డాక్టరు?'

'ఏమంటాడు? మనశ్శాంతిగా వుండాలిట! అప్పుడే మందులు పట్టిస్తాయంటాడు. అదే నాన్నకు లేదు. ఎంత చెప్పినా వినిపించుకోడు. పలుకరించిన ప్రతివారితోనూ—సత్యగోడు చెప్పుకొస్తాడు. చూస్తుంటే నాన్నకు పిచ్చి ఎక్కుతుందేమో అని భయంకూడా వేస్తోంది. మనిషి చూస్తే మంచానికలా అతుక్కుపోయాడు. మందులిస్తే సరిగ్గా మింగడు. నాకేమిటో ఆయన పరిస్థితి భయంగా వుంది!'

నా కడుపులో దేవినట్లయింది.

'బాబ్బాబూ! నీకు పుణ్యముంటుంది! ఆ చేత్తోనే మా ఆయనక్కూడా ఓ కార్డుముక్క గికిపడేయి. ఈ పిల్లలతో చస్తున్నాను ఒక్కదాన్నీ! కొంచెంసేపు నాన్న దగ్గర కూర్చుందామన్నా పిలువడనీయటం లేదు పాడు పిల్లలు!'

'అలాగే రాస్తాలే!' అన్నాను.

సుబ్బమ్మగారు 'వడ్డించమంటారా?' అంటూ వచ్చింది.

'అందరి భోజనాలూ అయినయి. నువ్వొక్కడివే వున్నావు తినేసిరా పట్టాభీ!' అంటోన్న సీత వదినకేసి చూస్తూ— 'సత్య తిన్నదా?' అడిగాను.

'సరిపోయింది! ఆవిడ కెప్పుడాకలేస్తే అప్పుడే వచ్చి తింటుంది! పిలిస్తే ఓపట్టాన రానూ రాదు! పొద్దున్నెప్పుడో నాలుగు మెతుకులు కతికింది. ఇప్పుడు ఘంట పదవుతోందా? వచ్చి తినాలని తెలియొద్దూ? చిన్నపిల్లల్లాగ వీరు సాగతీస్తారు? బొత్తిగా కొరకరాని కొయ్య అయింది!' అన్నది విదిలింపుగా.

సత్యపై అపరిమితమైన జాలి వేసింది.

'నాకూ — సత్యకూ వడ్డించండి!' అంటూ సుబ్బమ్మగారితో చెప్పి మేడ మెట్ల వైపు దారితీశాను.

చాపమీద వెల్లకిలా పడుకుని వుంది సత్యవతి.

'నిద్రపోతున్నావా?' అన్నా దగ్గరగా వెళ్లి.

'లేదు బావా! కూర్చో.' అంటూ తనూ లేచి కూర్చుంది.

నక్షత్రాల కాంతిలో సత్య ముఖం స్పష్టాస్పష్టంగా అవుపిస్తోంది.

'నేను విన్నది నిజమేనా?' అన్నా నెమ్మదిగా.

'నిజమే!' అని నవ్వింది. అంత చీకటిలో—నిశ్శబ్దంలో సత్య నవ్వు వింతగా ధ్వనించింది.

'ఎందుకలా చేశావు?'

'ముందిది చెప్పు! నేనంటే నీకెందుకింత శ్రద్ధ?'

'ఇదేం ప్రశ్న?'

'నీకు అర్థం లేనిదై వుండొచ్చు!'

రెండు క్షణాలు ఆలోచించాను.

'నీకు తెలియదూ?'

'పర్వాలేదు. గడుసుతనం నేర్చావు! తెలిస్తే నిన్నెందుకు అడుగుతాను?'

'అసలు విషయాన్ని దాటేయకు!' అన్నా చిరాగ్గా.

'ఏది అసలు విషయం? అది నా స్వవిషయం!' అన్నది కరుగ్గా.

మౌనంగా చూస్తూండిపోయాను. 'ఈ సత్య నాకు దూరమైపోతోందా?'

సత్య రెండు చేతులమీదా వెనక్కి వాలి ఆకాశంలోకి చూస్తోంది.

నే లేచి పిట్టగోడ దగ్గరగా నడిచాను. చీకట్లో దూరంగా వున్న చెట్లు మరింత చీకటిని పులముకున్నాయి. క్రిందనుంచి సీతవదిన పాడుతున్న జోలపాట తప్పించి ప్రకృతి అంతా నిశ్శబ్దంగా వున్నది. నా మనసులో అవమానం — ఆవేదన మంటలా జ్వలిస్తున్నాయి. వెనక్కి తిరిగి నిష్ఠూరంగా అన్నాను—

'నేను నీకు పరాయి వాడినయ్యానా సత్యా?'

'ఎంత చెప్పినా అర్థం చేసుకోనివాళ్లు— ఇంకేమవుతారు?'

ఎంత కఠినంగా మాట్లాడుతోంది! అయినా సత్యపై నాకు కోపం రావటం లేదు బాధ కలుగుతోంది.

'నువ్వెన్ని అన్నాసరే! మన ఇద్దరిమధ్యా వున్న అనుబంధం మాసిపోదు!'

'అనుబంధం! ఏమిటా అనుబంధం?' వెటకారంగా రెట్టించింది.

'ఇలా వెక్కిరించేవాళ్లకు ఏం చెప్పితే అర్థమౌతుంది?

'నువ్వు చెప్పేది నాకు తెలుసు! 'నువ్వు నీ మొగుడిదగ్గరకెళ్లు!' అనేగా?'

'ఆ అవకాశాన్ని చేజేతులా నీవే బుగ్గిపాలు చేశావు కదా?' నిట్టూర్చాను.

'అవును చేసుకున్నాను. నా జీవితాన్ని నాశనం చేసుకున్నాను. నా బ్రతుకుని బండలు చేసుకున్నాను. ఇప్పుడు ఏడుస్తున్నాను. ఏం? ఇప్పుడు నీకు తృప్తిగా వుందా? బాగా సంతోషం వేస్తోందా? సంతోషించండి.... బాగా సంతోషించండి!' పెద్దగా అంటూ హిస్టీరియా రోగిలా వెక్కివెక్కి ఏడ్వటం మొదలుపెట్టింది.

నేను కొయ్యబారిపోయాను. నాలోని సర్వశక్తులూ వుడిగిపోయినట్లయింది. జీవితంలో మొదటిసారిగా ఏడుస్తున్న సత్యను చూస్తుంటే మనసు ఆర్ద్రమయింది. ఏదో తప్పుచేసినవాడిలా పిడుగు వేసింది. ఏడుపు

ఉద్వేగం కొంచెం తగ్గినతర్వాత— ఆమెకు దగ్గరగా వెళ్ళి కూర్చుంటూ—

'ఏమిటే పిచ్చి? ఇప్పుడేమయిందని? పోనీ— సేవా ప్రస్తావనే ఎత్తను ఇంక. ఊరుకో సత్యా! నువ్విలా ఏడుస్తుంటే నాకు సంతోషమా? ఎంత దారుణంగా అంటున్నావు!' అన్నా—' ఓదార్పుగా భుజం మీద చేయివేసి.

'ఏమనిచ్చినా కావాలని తన సుఖాల్ని కూల్చదోసుకోదు. నామంచీ— చెడూ నాకు తెలియదా? ఎందుకిలా నన్ను వేలెత్తి చూపిస్తూ కుళ్ళబొడుస్తారు? చూస్తున్నావుగా. ప్రతివాళ్ళూ నాన్నను పరామర్శించే వంకతో రావటం — నన్నుచూసి హేళనగా — వెక్కిరింతగా సూటీపోటీగా అంటూ ఓ వింతమృగాన్ని చూసినట్లు చూడటం! ఏం చేశాను? నేను చేసిన తప్పేమిటి? పతివ్రత అనే ముసుగు కప్పుకుని— అసహ్యాన్ని మింగి— ఇష్టంలేని మొగుడితో కాపురం చేయటం లేదనేగా వీళ్ళ దుగ్ధ? నేను కాపురంచేస్తే వీళ్ళకెందుకు — చెయ్యకపోతే వీళ్ళకెందుకు? అసహ్యాన్ని — అయిష్టతను మింగటం నాకు చేతకాదు... అతి తండ్రయినాసరే! సోదరుడైనాసరే— మొగుడైనాసరే! ఎవరిపైనైనా అయిష్టతను ప్రకటించే అధికారం నాకు లేదా? ఇష్టంలేని కూరనే ఎవరూ తినరే! అలాంటిది నేనేదో హారి చెప్పి చేతల్లో వురితీస్తున్నట్లు ఎందుకీ తిరస్కారం?'

మధ్యమధ్య ఆగుతూ— కళ్ళు తుడుచుకుంటూ— రుద్ధకంఠంతో అంటున్న సత్యవతి మాటల్లోని— నిజాయితీకి చలించిపోయాను. ఆమె మనసు చాలా గాయపడి వుంటుంది. అప్రయత్నంగా ఆమె తలపై చేయివేసి నిమిరాను— అనునయంగా.

తలమీదున్న నాచేయి — తన చేతిలోకి తీసుకుంటూ—

'బావా! ఇది చెప్పు! ఈ చేయి ఇలాగే స్థిరంగా అందిస్తూ— జీవితాంతం నాకు తోడుగా వుంటావని! ఇంక నేను ప్రపంచంతో దేనికీ భయపడను!' ఆవేశంగా అన్నది.

'సత్యా! నీకేం మతిపోయిందా?' విస్మయపాటుతో పలికింది గొంతు.

'కాదు బావా! మతి వుండే అంటున్నాను. చిన్నప్పటినుంచీ— నేను అభిమానించిన— మనసుపడిన వాడిచేయి ఇది! వయసు వచ్చిన తర్వాత నీతోడే కావాలనుకున్నాను. నిన్నే పొందాలనుకున్నాను. నిన్ను వూహించుకునే కలలు కన్నాను...'

మధ్యలోనే కంగారుగా అన్నాను.

'అపు సత్యా! ఏమిటీ ధోరణి?'

నవ్వింది.

'నాకేం పిచ్చి యెక్కలేదులే బావా! ఈరోజు— ఈ చీకట్లో— ఈ ఒంటరితనంలో— ఈ విషాదంలో నన్ను మనసువిప్పి చెప్పనీయి. ఎన్నోసార్లు నీ అంతట నీవే తెలుసుకుంటావని ఎదురు చూశాను. కానీ— నీ హృదయంలో నాకు వున్న స్థానం వేరని ఆలస్యంగా తెలుసుకున్నాను. ఆ నిస్పృహలో ఎవరైతేనేం? అనుకుని— ఇంకరాన్ని పెళ్ళాడాను. అతను — నన్ను అనురాగంతో చూసుకునివుంటే — నా కథ వేరుగా వుండి వుండేది' నిట్టూర్చింది.

'ఇవన్నీ నాకెప్పుడూ చెప్పలేదేం?'

'అనేకసార్లు నా మనసు నీకు తెలియబరిచాను. నువ్వు గ్రహించలేదు. పోనీలే బావా! ఇప్పుడు చెప్తున్నాగా. నన్ను నువ్వు ప్రేమించక్కర్లేదు. నేనంటే నీకు 'ఇష్టం' వున్నది కదూ? ఆ 'ఇష్టం' చాలదూ — సుఖంగా జీవించటానికి?'

గుండెలను చీల్చుకుని లోపలి మెత్తనైన పొరలను సూటిగా తాకిన ఆ ప్రశ్న ములుకులా నన్ను బాధించసాగింది. సత్యను వివాహం చేసుకోవాలనే ఆరాటం నాకు లేదు. పెళ్ళి అనగానే— మధురమైన ఊహలతో— వొళ్ళు తెలిపోవటం లేదు. సత్యంటే నా కిష్టమే. కానీ 'పెళ్ళి' అనగానే— నీరు కారిపోతోందా ఇష్టం!

'సత్యా! ఓ పక్కన మామయ్యిక్కలా వుంటే — ఇప్పుడా ఈ విషయాలు మాట్లాడుకునేది? తర్వాత తీరిగ్గా మాట్లాడుకుందాం! పద. భోజనంచేసి వద్దాం!' అన్నాను— ప్రసంగాన్ని మారుస్తూ— చెయ్యి విడిపించుకుని.


'నా కాకలిలేదు— నువ్వెళ్ళి తినేసేయి!' అన్నది నిట్టూరుస్తూ.

'ఎవరిమీదో అలిగి— అన్నం మానేస్తావా?'

'ఆకలేస్తే నేనే వచ్చి తింటాను: అలగటం లేదు!'

'అయితే నీమీదొట్టు! నువ్వు తినకపోతే నేనూ తినను!'

'పిచ్చిబావా! ఒట్టువేసినంత మాత్రాన ఇష్టంలేని పనులు చేయగలమా? పోనీ నేనూ ఒకని చేస్తాను. నువ్వు నన్ను



ప్రశ్నావళి ... ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుచున్నాము. — సం॥


## పెళ్లికావాలా...!

మీ దాంపత్య సుఖానికి, అంతరంగిక మానసిక సమస్యల పరిష్కారానికి, ఆనందమూ, ఆరోగ్యమూ విజ్ఞానానికి సలహాలకు ప్రతి భార్యా భర్త చదివి తీరవలసిన **అంబడిపూడి** పుస్తకాలు ... మీ ఊళ్ళో న్యూస్ ఏజెంటుని అడగండి లేదా 15 రూపాయలు మనియార్డరు చేస్తే రిజిష్టర్డు పోస్టులో పదిరకాలు పుస్తకాలు పంపుతాము. V.P. పద్ధతి లేదు

**జలజ ప్రచురణలు,** విజయనగరం 3 విశాఖ జిల్లా

## మీకు సంతానం లేదా?



... నిరాశచెందిన సోదరీమణులు, మా సలహా సంప్రదింపులచే, దేశములోపల ప్రాంతముల స్త్రీలు సంతానవతులై పంపిన ప్రశంసా పత్రములు అనేకము గలవు. **ఉచిత సలహా.** వివరములకు.

**శ్రీనాగార్జున మూలికా కుటీరం**

రైల్వే స్టేషన్ వద్ద రామాలయం వీధి,

**తెనాలి - 2.**

## బట్టతల

జుట్టు రాలిపోతున్నదా ? బట్టతల ఏర్పడుతూందా ? విచారపడకండి. మా ఆయుర్వేద తైలమును వాడండి. శిరోజాలు రాలటం ఆగగలదు. వెంట్రుకలు మరల పెరుగును. ధర రు. 12. ఒక కోర్సునకు 3 సీసాలు. రు. 30.

Gaya Ayurvedashram (S.S.B.)
P. O. Katri Sarai (Gaya)


# తిరిగిరాని వసంతం

పెళ్లాడకపోతే- నేను చచ్చినంత ఒట్టు ! ఊఁ? మరి నన్ను పెళ్లి చేసుకుంటావా?' నవ్వింది.

'అబ్బ ! నిన్ను వాదనలో ఎవరూ గెలువలేరు. ఆ విషయాన్ని నేనాలోచించి చెప్తా నన్నాగా! సాయంకాలా నీకు మేలే చేస్తాను ఇంక లేచి రా!' లేచి నిలబడి— సత్య చేయందుకుని— పైకి లేపబోయాను. తన రెండు చేతులూ కలిపి నాచేయి పట్టుకుని — తనవైపు గుంజింది. అనుకోని ఈ హఠాత్పరిణామానికి ముందుకు తూలి— సత్య ప్రక్కన కూలబడిపోయాను. చటుక్కున నావైపు తిరిగి నన్నల్లుకుపోయిందామె! నా చెంపలమీద ఆమె వెచ్చని వూర్పులు.

'బావా ! బావా !! నా బాధ నీకెలా చెప్తే అర్థమౌతుంది ? నా వేదన నీకే విధంగా బోధపరచను ? నా హృదయం ఇంతకంటే ఇంకా ఎలా విశదపరచను ? నాలోని ప్రతి రక్తబిందువూ— అణువణువూ నిన్నే జపిస్తున్నాయంటే నమ్ముతావా? ఏం చెప్పి నిన్ను నావాడిని చేసుకోను? ఎలా నమ్మించి నిన్ను దక్కించుకోను ? అయ్యో బావా! నన్ను నమ్మలేవా?' మెల్లిగా — వేదనగా అంటూ తన మెత్తని పెదిమల్ని— నాచెంప కాన్చింది. జరిగేది కలో— యథార్థమో— అర్థం కానంతగా నిర్భ్రాంతపడి కూర్చుండి పోయాను.

'చిన్నప్పుడు నీ దెంత మెత్తని మనసు! ఇప్పుడిలా కఠినుడివై పోయావేం?'

నాలో ఏదో కలవరం ! రెండుచేతులతో సత్యను చుట్టేసి— గాఢంగా హృదయానికి హత్తుకోవాలనే బలమైన కోరిక కలిగింది. కాని ఆపని చేయలేకపోయాను. ఒకరికోసం మరొకరం పుట్టామన్నంత గాఢమైన నమ్మకాన్ని కల్గిస్తున్న ఆక్షణం చాలా విలువైందనిపిస్తోంది.

'పట్టాభీ!' క్రిందనుంచి సీతవదిన పిలుపు.

ఉలిక్కిపడి లేచాను

ఆ చీకట్లో — నేనూ సత్య కొంత సన్నిహితంగా మెలిగామన్న నిజం నన్ను సిగ్గుతో చితికిపోయేలా చేస్తోంది.

'వెళ్లు బావా ! భోజనం చేసేయి. పొద్దుపోయింది!' అన్నది సత్య నిర్వికారంగా.

'నువ్వు రావన్నమాట!'

'చెప్పానుగా ! నా కాకలి లేదని!'

'అదే ఎందుకు లేదు?'

'కొన్ని ప్రశ్నలకు — సమాధానా లుండవు!'

'ప్లీజ్ సత్యా ! ఈ వితండవాదన మానేసేయి. నాపై నీకేమాత్రం గౌరవం వున్నా......'

'పిరికివాళ్లను చూస్తే గౌరవంకాదు— జాలివేస్తుంది.'

చురుక్కున నాటిందీ సమాధానం. కోపంతో మండిపోయాను.

'ఛీ ! నీలాంటి మొండిదానితో నాకేమిటి!' చివాలున వెనక్కి తిరిగి క్రిందకు వచ్చేశాను.

'సత్య వస్తోందా?' అడిగింది సీతవదిన.

'రాదుట!' అన్నా పొడిగా.

'నాకు ముందే తెలుసు!' అంటూ నవ్వింది.

ఆ నవ్వులో ఏవో అర్థాలు వినిపించి మొహం ముడుచుకుని వంటింట్లోకి నడిచాను.

భోజనం అయిన తర్వాత- మావయ్యకు కొంచెంసేపు కాళ్లువొత్తుతూ ఆకబురూ— ఈకబురూ చెప్తూ కూర్చున్నాను. ఆయన కోసం తెచ్చిన ఆపిల్‌పండ్లు ముక్కలుగా కోసి — తినిపించాను. ఆయన నిద్ర పోయాక — నాకోసం వేసిన పక్కమీదకు చేరి పడుకొన్నానన్నమాటేగాని— నిద్ర పట్టటంలేదు. ఆకాశంలో దట్టంగా అల్లుకున్న చుక్కలకేసి చూస్తూ చాలాసేపు గడిపాను. ఆలోచనల్లో ఎప్పటికో నిద్రపట్టింది.

'పట్టాభీ ! పట్టాభీ !!' అంటూ ఎవరో నన్ను పట్టి కుదుపుతోంటే గభాలున కళ్లువిప్పి లేచి కూర్చున్నాను. కొద్ది— కొద్దిగా వెలుగునస్తోంది.

సీతవదిన కంగారుగా— 'నాన్న పలకటం లేదు— నాకేదో భయంగా వుంది— డాక్టర్‌ను పిలుచుకురా!' అంటోంది— వొణికిపోతూ.

నాకు మతిపోయినట్లయింది. గబగబా లేచి షర్టువేసుకుని వీధిలోకి పరిగెత్తాను

డాక్టర్ చెయ్యిపట్టి చూసి వదిలేసూ— 'పోయి చాలాసేపయింది' అన్నాడు— మెడికల్ చెస్ట్ తీసుకుని లేచాడు.

(ముగింపు వైవారం)